

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 పేజీలు:6


## 'అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతకు

# నూతన దిశ

- ఏప్రిల్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం
- ప్రమాదాల తగ్గింపే లక్ష్యం



## రోడ్డు భద్రతపై

# సమగ్ర దృష్టి

- 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం"
-ప్రజల్లో అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యం: సిఎస్, డీజీపీ



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై చర్యలు చేపడుతున్నప్పటికీ ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. వాహనాల పెరుగుదల, అతి వేగంతో డ్రైవింగ్ ప్రధాన కారణాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రోడ్డు భద్రతపై సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, వారాంతర "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల ప్రాణాలను రక్షించడం, సురక్షిత రహదారుల ఏర్పాటు అని సిఎస్ స్పష్టం చేశారు.

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, ఇది సాధారణ కార్యక్రమం కాదని, పలు శాఖల సమన్వయంతో అమలు చేయాల్సిన సమగ్ర చర్య అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో పాదచారులు, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా బాధితులవుతున్నారని, అవగాహన కార్యక్రమాలు అత్యవసరమన్నారు. గత మూడు నెలల్లో రోడ్డు భద్రత చర్యల్లో గణనీయ పురోగతి సాధించామని తెలిపారు.

## ఈవీఎంల వద్ద

# పటిష్ట భద్రత



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలో ఈ వీ ఎంలు భద్ర పరిచిన గోదాము పటిష్ట భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. సీసీ కెమెరాల,భద్రతా, పోలీసుల బందోబస్తు ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈ వీ ఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే గురువారం నెలవారి తనిఖీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ, రాణి దేవి పాల్గొన్నారు.

# అర్హత గల బాలికలకు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

:శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026-27 విద్యా సంవత్సరానికి పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హత గల బాలికల నుండి దరఖాస్తులను



# రోడ్డు భద్రతపై సమగ్ర దృష్టి

కార్యక్రమ షెడ్యూల్:

ఏప్రిల్ 13: గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు

ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాణం

ఏప్రిల్ 15: "చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే" -- సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన

ఏప్రిల్ 16: ప్రభుత్వ ఉద్యోగులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రచారం

ఏప్రిల్ 17: "గోల్డెన్ అవర్" అత్యవసర స్పందన శిక్షణ

ఏప్రిల్ 18: ట్రాఫిక్ ఉల్లంఘనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమాలు


మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ జానకి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియా, జడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా రవాణా అధికారి రఘు, డి.ఆర్.డిఓ నరసింహులు, ఆర్ ఓ బి, జాతీయ రహదారుల సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఆదియోధుడు రాంజీగోండ్

## - రాంజీ గోండ్ వర్ధంతి
## - గుమ్మడి లక్ష్మీనారాయణ

భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం అంటేనే సహజంగా స్ఫురించేది 1857 సిపాయిల తిరుగుబాటు. మధ్య భారతదేశంలో గోండ్వానా ప్రాంతంలో భాగమైన ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల (గోండుల) నాయకత్వంలోని రాంజీగోండు అధ్వర్యంలో 'రోహిల్లా తిరుగుబాటు' (1838 - 60), కుమరంభీమ్ చేసిన 'జోడేఘాట్ తిరుగుబాటు' (1938 - 40) దేశంలో ఆదివాసీ తొలి చారిత్రక పోరాటాలుగా నిలిచాయి. రాంజీగోండు స్మరణకు ఆనవాళ్ళు కూడా లేకపోవడం పాలకుల వివక్షకు దర్పణం. మధ్య భారతంలోని మహారాష్ట్ర, ఒడిషా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నివసించే అనేకమంది గిరిజన తెగలలో ప్రధానమైనది గోండు. మధ్యప్రదేశ్ నివసించే గోండులలో మురియాగోండ్, మారియా గోండు ఉపతెగలు కాగా, మహారాష్ట్ర, ఆంధ్ర, ఒడిషాల్లో రాజ్ గోండ్, దుర్వగోండ్ ఉపతెగలుగా ఉన్నాయి. వీరినే 'కోయత్తోర్'గా కూడా పిలుస్తారు.




**రాజులుగా ఉంటూనే**

గోండుల పరిపాలన క్రీ.శ. 1240 - 1750 వరకు సుమారు 5 శతాబ్దాలు సాగింది. గోండ్వానా రాజ్యాన్ని భీం బలాల్ సింగ్ వార్ధా నది పక్కన ఉన్న సిర్పూర్ (టీ)ను రాజధానిగా చేసుకొని పాలించాడు. తర్వాత అతని వారసులుగా బలాల్ సంగ్, హెర్సింగ్, తల్వర్ సింగ్, కేర్ సింగ్, రాంసింగ్, సూర్జా బలాల్ సింగ్ గోండ్వానా రాజులుగా పరిపాలన సాగించారు. సూర్జా బలాల్ సింగ్ ఢిల్లీ సుల్తానుల సైన్యంతో యుద్ధంచేసి విజయం సాధించారు. సుల్తానులు గోండ్వానాలోని దక్షిణ మండల ప్రాంతాన్ని 'షేర్ 'షా' బిరుదును గోండుల తొలి బలాల్ సింగ్ కు కానుకగా ఇచ్చారు. అందుకే గోండురాజులు తమ పేరు చివర సింగ్ కు బదులుగా 'షా' పెట్టుకున్నారు. సూర్జా బలాల్ సింగ్ తనయుడు ఖండియా బలాల్ షా రాజధానిని సిర్పూర్ (టి) నుంచి చంద్రాపూరుకు మార్చాడు. తొమ్మిది మంది గోండు రాజులలో చివరివాడైన నీల్ కంఠ షా ను మరాఠీలు బందీచేసి చంద్రాపూర్ ను ఆక్రమించుకున్నారు. దీంతో గోండ్వానా ప్రాంతం క్రీ.శ. 1750-1802 వరకు మరాఠీల ఆధీనంలోకి వెళ్ళింది. మరాఠీ రాజులు బ్రిటిష్ వారికి తలొగ్గి గోండ్వానాను తెల్లదొరలకు అప్పగించారు. దీంతో గోండుల పాలన అంతమై ఆంగ్లేయుల, నైజాముల పాలన ఆరంభమైంది. ఈ పాలకుల దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా గిరిజనులు తిరుగుబాటు ఉద్యమాలు ఒక్కొక్కటిగా ఆరంభమైనాయి.

**రాంజీ గోండు సారథ్యంలో:**

ఆదిలాబాద్ జిల్లాలోని గోండుల్లో ధైర్యశాలిగా పేరున్న మార్సికోల్ల రాంజీగోండ్ 1838-1880 మధ్యకాలంలో నాటి జనగాం (ఆసిఫాబాద్) కేంద్రంగా చేసుకొని బ్రిటిష్ సైన్యాలను ధీటుగా ఎదుర్కొన్న తొలి గిరిజన పోరాటయోధుడు. బ్రిటిష్ సైన్యంతో ఎదురొడ్డి వీరమరణం పొందిన ఝాన్సీ లక్ష్మీబాయి, ఆ తదుపరి నానాసాహెబ్, తాంతియా తోపే, రావు సాహెబ్ లు తమ బలగాలతో విడిపోయారు. తాంతియా తోపే నర్మదానది దాటి హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించే ప్రయత్నంలోనే నైజాము నవాబుల వల్ల తాంతియా తోపే తమ గమ్యాన్ని మార్చుకున్నారు. తోపే అనుచరగణం - రోహిల్లా సిపాయిలు పెద్ద సంఖ్యలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, బీదర్, పర్బనీ, ఆంధ్రప్రదేశ్ లోని ఆదిలాబాద్ జిల్లాల్లోకి ప్రవేశించారు. రోహిల్లా సిపాయిలు అజంతా, బస్మత్, లాథూర్, మఖ్తల్, నిర్మల్ ప్రాంతాలను పోరాటకేంద్రాలుగా చేసుకున్నారు. రోహిల్లాల నాయకుడిగా ప్రకటించుకున్న రంగారావు నిజాం ప్రభుత్వాన్ని, బ్రిటిష్ వాళ్లను తరిమేసేందుకు పూనుకున్నాడు. సైనిక బలగాల శిక్షణలో భాగంగా ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసే క్రమంలో బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. యావజ్జీవ శిక్ష అనుభవిస్తూ రంగారావు అండమాన్ జైలులో 1860లో మరణించాడు. ఆ తర్వాత రోహిల్లాల తిరుగుబాటు రాంజ్ గోండ్ నాయకత్వంలో తీవ్రరూపం దాల్చింది. రోహిల్లా సిపాయిల తిరుగుబాటు ప్రధానంగా అసిఫాబాద్ నిర్మల్ కేంద్రంగా జరిగింది. అది ప్రధానంగా గోండులు, కోలాము, కోయ ల గిరిజనులుండే ప్రాంతం, రాంజీ గోండ్ సారథ్యంలో రోహిల్లా సిపాయిల తిరుగుబాటుగా మారింది.

**మర్రిచెట్టుకు ఉరి వేసి:**

బ్రిటిష్ రోహిల్లాల మధ్య తిరుగుబాటు తుది కీలక ఘట్టం 1880 మార్చి, ఏప్రిల్లో జరిగింది. బ్రిటిష్ ప్రభుత్వం గోండుల తిరుగుబాటును అణచివేసే బాధ్యతను కల్నల్ రాబర్ట్ కు అప్పజెప్పింది. బ్రిటిష్ వారి ఆకృత్యాలతో గోండు గిరిజనులు బానిస బతుకులు వెళ్ళదీశారు. తెల్లదొరల నిర్బంధాన్ని వ్యతిరేకించడం, వెట్టికి ప్రతిఫలం ఆశించడాన్ని తెల్లదొరలు సహించలేకపోయారు. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూర్, లక్సెట్టిపేట, ఉట్నూర్, జాద్ వంటి ఏజెన్సీ ప్రాంతాలు బ్రిటిష్ వారి దౌర్జన్యంతో అల్లకల్లోలంగా మారాయి. రాంజీ నాయకత్వంలో రోహిల్లాలతో పాటు 500 పైగా గోండులు పులిబెబ్బులులై విల్లంబులు, బరిసెలు, తల్వార్లు ధరించి కదనరంగానికి సిద్ధమయ్యారు. వెయ్యి మంది రోహిల్లాలు, గోండులు కలిసి నిర్మల్ సమీప కొండలను కేంద్రంగా చేసుకొని పోరాటం చేశారు. నిర్మల్ సమీప కొండలను స్థావరంగా చేసుకొని పోరాడుతున్న వారిపై నిర్మల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిజాం బలగాలు వారిపై దాడులు చేశాయి. అడవంతా తుపాకులమోతతో మారుమోగింది. సంప్రదాయక ఆయుధాలతో పోరాటానికి దిగిన ఆదివాసులు ఆధునిక ఆయుధాలు, తుపాలకులు ముందు నిలువలేకపోయారు. తెగించి పోరాడుతున్న ఆదివాసులను కాల్చిచంపారు. కడదాకా పోరాడిన రాంజీగోండు సహా 1000 మందిని పట్టుకొని నిర్మల్ నడిబొడ్డున ఉన్న 'ఊడలమర్రి' చెట్టుకు 1880 ఏప్రిల్ 9న ఉరితీశారు. ఆ మర్రిచెట్టు ఇప్పుడు "వెయ్యి ఉరిల మర్రిచెట్టు" గా ప్రసిద్ధి. అలాగే ఆ చెట్టు అమాయక అడవిబిడ్డల ఆర్తనాదాలను, బ్రిటిష్ నిరంకుశత్వాన్ని చేధించిన వైనాన్ని అణువణువునా జీర్ణించుకొని ఉంది.

# 'అరైవ్ అలైవ్"తో రోడ్డు భద్రతకు నూతన దిశ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి బ్యూరో) రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన "అరైవ్ అలైవ్ కార్యక్రమం"ను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి అధికారులకు ఆదేశించారు. గురువారం రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో "అరైవ్ అలైవ్ కార్యక్రమం"ను ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు, ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై దృష్టి సారించనున్నారు. ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి తమ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, బాలాజీ, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నర్సింలు, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల బాలికలకు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ సంస్థలో మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ బాలికలు,నిరాశ్రయులు,చైల్డ్ హోమ్స్/మహిళా సంస్థల్లో ఉన్న బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు మరియు దివ్యాంగ బాలికలు ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.సంస్థలో సివిల్,ఎలక్ట్రికల్ ఌ ఎలక్ట్రానిక్స్,కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ ఌ కమ్యూనికేషన్,సెమీకండక్టర్ టెక్నాలజీ,ల్యాండ్‌స్కేప్ డిజైన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని,ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 360 సీట్లు ఉన్నాయని వెల్లడించారు.ఈ సీట్లలో 70 శాతం అనాధ,నిరాశ్రయ బాలికలకు,3 శాతం దివ్యాంగులకు కేటాయించినట్లు తెలిపారు.అభ్యర్థులు

కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని,పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు.దరఖాస్తుతో పాటు కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (అనాధలకు మినహాయింపు), తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం,సంబంధిత సంస్థ నుండి బోనఫైడ్ సర్టిఫికేట్,టీసీ,అధ్యయన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల మెమోలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన పత్రాలతో కలిసి మే 25,2026 లోపు హైదరాబాద్‌లోని మహిళా అభివృద్ధి ఌ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం (ఎ8-3-222, మధురానగర్,సారథి స్టూడియో సమీపంలో,యూసఫ్‌గూడ,అమీర్‌పేట్, హైదరాబాద్-500038)కు పంపించాలని సూచించారు.మరిన్ని వివరాలకు గద్వాల పాత కలెక్టరేట్‌లోని బాలరక్షా భవన్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ఈనెల ఏప్రిల్ 12న రైల్వే లైన్ సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో కొల్లాపూర్ గర్జన మహాధర్నా ను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎంటీ ఫయాజ్ పిలుపు.



**కొల్లాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జడ్చర్ల కొల్లాపూర్ నంద్యాల రైల్వే లైన్ల సాధన కోసం సిపిఐ తలపెట్టిన కొల్లాపూర్ గర్జన మహా ధర్నా కార్యక్రమాని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు స్వాతంత్రం చిందించిన తొలి నాళ్ళ నుంచి నేటి వరకు అనేక నాయకులు పార్టీలు ప్రభుత్వాలు జడ్చర్ల టు నంద్యాల కొల్లాపూర్ మీదుగా రైల్వే లైన్లు సాధిస్తాం తెస్తామని ప్రకటనలు చేస్తూ వచ్చారని అవి నేటికీ నెరవేరలేదని ఈరోజు గద్వాల మాచర్ల లైన్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం జడ్చర్ల కొల్లాపూర్ మీదిగా నంద్యాలకు వెళ్లే లైన్ కు మాత్రం నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు ఇందుకు నిరసిస్తూనే కొల్లాపూర్ ప్రాంతానికి వరప్రసాదంగా మారనున్న రైల్వే లైన్ల సాధన కోసం సిపిఐ పోరాటం ప్రారంభిస్తుందని అందులో భాగంగానే ఏప్రిల్ 12వ తేదీన కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కొల్లాపూర్ గర్జన పేరుతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఫయాజ్ తెలిపారు ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి గారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా గారు ఇతర నాయకులు హాజరవుతున్నారని నేడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెప్పేటి విజయుడు ఆర్ ఇంద్ర కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు కోడేరు మండల కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ పెద్దకొత్తపల్లి మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణా పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్ నాయుడు మండల నాయకులు సంఘం కృష్ణ జంగం శివుడు చేపల శేఖర్ తదితరులతో కలిసి మాట్లాడారు ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

## పాఠశాలను అంగన్వాడీ 18 సెంటర్ ని సందర్శించిన కౌన్సిలర్



**కొల్లాపూర్ ఏప్రిల్ 9.ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో 10వ.వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వార్డులోని యు.పి.ఎస్. పాఠశాలను అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం 18వ. సెంటర్ ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా 10వ.వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్.ఉపద్యాయులతో అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థులకు ఇచ్చే ఆహారం గురించి గర్భిణీ స్త్రీలకు ఇచ్చే బలామృతం పాలు గుడ్లు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సెంటర్ లో విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు మేను ప్రకారం ఆహారం ఇవ్వాలని సూచించారు అంగన్వాడీ కేంద్రంలోని రికార్డును పరిశీలించారు.పాఠశాల భవనం మరియు అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి వెంటనే టీచర్ నియమించడానికి కృషి చేస్తామని తెలిపారు. యు. పి.ఎస్. వరిదేల పాఠశాల లో బడిబాట కార్యక్రమం ద్వారా పిలన్ని ప్రభుత్వ పాఠశాలలో అధికంగా చేర్పించే కార్యక్రమం చేపట్టాలని ఆ కార్యక్రమంలో తాను కూడా ప్రత్యక్షంగా పాల్గొంటానని సూచించారు.10వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ గారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి ప్రశ్న పత్రంలో ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. మన మంత్రి పేరు, రాష్ట్ర ముఖ్యమంత్రి వార్డు కౌన్సిలర్ పేరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడీ కెద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే బలామృతంని మరియు గుడ్లను పంపిణీ చేసిన 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ వివరించారు.కార్యక్రమంలో.ఉపద్యాయులు 10వ. వార్డు కాంగ్రెస్ నాయకులు షఫీ,అలీ,ఖాదర్,సలీం. తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో చౌకధర దుకాణం ప్రారంభం...



**కొల్లాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గంపెద్దకొత్తపల్లి మండలంలోని మారుమూల ప్రాంతం నల్లమల్ల గిరిజన గ్రామమైన చంద్రబండ తండా గ్రామంలో బుధవారం రోజు గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్ ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్. ఆద్వర్యంలో గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, చౌకధర దుకాణమును గ్రామ పరిపాలనా అధికారిజి.పి.ఓ.కృష్ణా గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ మారేడుమాన్ దిన్నె గ్రామ సర్పంచ్ పాత్లావత్ లాలి బాలు నాయక్ గారులు ఘనంగా ప్రారంభం చేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా గ్రామ ప్రజలు వృద్దులు మహిళలు గత ఎనో సంవత్సరాల నుండి మా గ్రామము నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మారేడుమాన్ దిన్నె గ్రామానికి వెళ్ళి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తీసుకునే వారు.

రేషన్ బియ్యం తీసుకోవడం కోసం గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు.ఈ సమస్య పరిష్కారం చేయాలని గతంలో రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మండల మాజీ ఎంపీపీ. సూర్య ప్రతాప్ గౌడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభం చేయుట కోసం గ్రామానికి వచ్చిన సందర్భంగా రేషన్ బియ్యం సమస్యను వారికి తెలియజేశారు.ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని నూతన డీలర్ షాపు మంజూరు చేయాలని తాత్కాలికంగా రేషన్ బియ్యం అక్కడే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమస్యను పరిష్కారం చేయాలని మండల తహసీల్దారు శ్రీనివాసులు కొల్లాపూర్ ఆర్డీఓ భన్సిలల్ కు విన్నవించాము.వారి కృషి ఫలితంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సుదీర్ఘమైన సమస్యను తీర్చుడంతో గ్రామంలోనే చౌకధర దుకాణం ఏర్పాటు చేసి ప్రజల కష్టాన్ని తీర్చారు.దీనితో గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తు రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మండల మరియు జిల్లా అధికారులకు కృతజ్ఞత లను తెలియజేసారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు వార్డు మెంబరులు మూడావత్ శంకరమ్మ హన్మంతు నాయక్ జరుపుల బుట్టితారు నాయక్ గ్రామ నాయక్ కేతావత్ గేమ్యా నాయక్ మూడావత్ పీర్యా నాయక్ కోడావత్ సోమ్లా నాయక్ మూడావత్ బాలు నాయక్ కేతావత్ భాస్కర్ నాయక్ కేతావత్ లాల్యా నాయక్ కేతావత్ వేణుగోపాల్ కోడావత్ రాంలాల్ నాయక్ కాట్రావత్ గోపి నాయక్ రాంసింగ్ నాయక్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ బండారి సురేష్...




**కొల్లాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ వాహనాలను తనిఖీ చేసిన దృశ్యం. మద్యం గంజాయి మత్తు పదార్థాలకు ఫస్ట్ నేను ఆవరణలో తిరుగుతూ బానిసలు అవుతున్న యువతకు కూడా హెచ్చరిక సరైన పద్ధతిలో యువత నడుచుకోవాలని కోరుకుంటూ, ఒకవేళ ఎక్కడైనా ఎప్పుడైనా యువత ఇలాంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉంటుంది.

మోటారు వాహనాల చట్ట ప్రకారం ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్స్ ఆర్ సి బుక్స్ ఇన్సూరెన్స్ ఇతర డాక్యుమెంట్లు ఏవి లేకుండా హెల్మెట్ లేకుండా వాహనాలను రోడ్లపై నడపడం చేయకూడదని అలా చేస్తే అట్టి వాహనాలను తనిఖీలలో పట్టుకొని కోర్టులో సీజ్ చేయడం జరుగుతుందని కొల్లాపూర్ మండల పోలీస్ ఎస్ఐ బండారి సురేష్ ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు.గురువారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తూ, నెంబర్ ప్లేట్స్ లేని నిబంధనలకు విరుద్ధం గా నడుపుతున్న 14 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై బండారి సురేష్ తెలియజేశారు.

## మొక్కజొన్న రైతులకు ఊరటగా కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అయిజ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**

నడిగడ్డ ప్రాంతంలో మొక్కజొన్న పండించిన రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో నాయకుడు సంపత్ కుమార్ మంత్రి స్థాయిలో చర్చించి అలంపూర్ నియోజకవర్గంలోనే రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించారని అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మన్ కుమార్ తెలిపారు.గురువారం అయిజ పట్టణంలోని మార్కెట్ కమిటీ సబ్ యార్డ్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రస్తుతం మధ్యదళారుల చేతుల్లో రైతులు నష్టపోతున్నారని,ఒక్క క్వింటాల్‌కు రూ.700 వరకు నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కనీస మద్దతు ధర రూ.2400 ప్రతీ క్వింటాల్‌కు చెల్లించేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రభుత్వ పరంగా రైతులకు సహాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని,రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తక్షణ చర్యలు తీసుకుని కొనుగోలు కేంద్రం ప్రారంభించామని తెలిపారు.గత 20 రోజులుగా తాము కృషి చేసి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు.ఈ విషయంపై అలంపూర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి,సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు, కౌన్సిలర్లు మైనర్ బాబు,సులోచనమ్మ,చిన్నికృష్ణ,మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్,సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజ్,కాజా,బోయ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కలిసి పని చేద్దాం

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసం చెన్నయ్య సాగర్

**నర్వ ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి**

గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలను పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండి గ్రామాల అభివృద్ధి చేసుకుందామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ పేర్కొన్నారు, గురువారం లంకల గ్రామంలో ప్రజా పాలన-ఇండ్ల భూమి పూజ కార్యక్రమాలు గౌరవ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి , ఆదేశాలను అనుసరిస్తూ,మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని లంకాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల భూమి పూజ కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలప్పుడే రాజకీయాలు గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం: అని తెలిపారు, గ్రామంలోని ప్రతి పేదవాడికి సొంత గోడు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను పేదలకు కేటాయింపజేసి, లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు,ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 1 డీకే.సుజాత. 2. పెద్దబీమన్నోల్ల శారద గారి ఇంటి నిర్మాణానికి స్థానిక సర్పంచ్



శివ కుమార్ రెడ్డి వార్డు సభ్యులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించారు, .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రాజబాబు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని రక్షించుకొండి






**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే . లక్ష్మిపతి గౌడ్**

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 09( ప్రజా జ్యోతి)**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా గురువారం నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలోఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ కే . లక్ష్మీపతి గౌడ్ ఏర్పాటు చేసారు . ఇట్టి కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సెల్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' జరుపుకొంటూన్నామని , ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని , ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మరియు మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీగా ఉన్న జీవన విధానములో చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నరని, దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు . ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం, వేళకు భోజనం: విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోవాలని , దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవని, పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుందని , తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లకూడదని, అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయాలు తాగొద్దని, వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించాలని, రాత్రివేళ్లలో సరైన నిద్ర అవసరమని, మానసిక ఒత్తిడిలకు గురి కావొద్దని , యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచునని తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి డాక్టర్లు సంతోషి , భవాని, సంజీవయ్య , పోలీస్ సిబ్బంది , అంగన్వాడి టీచర్లు , ఆశావర్కర్లు , గ్రామా ప్రజలు, పారా లీగల్ వాలంటీర్లు హాజమ్మ , నారాయణ , పాల్గొన్నారు .

# యశోద హాస్పిటల్స్ అరుదైన ఘనత

**- 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు...**

**-బ్లడ్ గ్రూప్ భిన్నమైనా విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు**

**- వైద్యరంగంలో కొత్త దిశ**

మహబూబ్ నగర్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి బ్యూరో) హైదరాబాద్లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ చికిత్స విభాగం అరుదైన రికార్డును నెలకొల్పింది. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర చక్రవర్తి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఇప్పటి వరకు 346 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి, అనేక మంది రోగులకు పునర్జన్మనిచ్చింది. గురు వారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య నిపుణులు మాట్లాడుతూ, కిడ్నీ మార్పిడిలో తమ బృందం సాధించిన పురోగతిని వివరించారు. సాధారణంగా కిడ్నీ మార్పిడికి రక్త గ్రూప్ సరిపోవడం అత్యవసరమైన అంశం అయినప్పటికీ, యశోద వైద్య బృందం ఏబీఓ-ఇన్కంపెటబుల్ ట్రాన్స్‌ప్లాంట్ విధానంతో రక్త గ్రూప్ భిన్నంగా ఉన్న రోగులకు కూడా విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి కొత్త మార్గాన్ని చూపింది.వయస్సు కూడా చికిత్సకు అడ్డంకి కాదని నిరూపిస్తూ, 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్లో కూడా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను సాఫీగా పూర్తి చేసి వారి జీవితకాలాన్ని మెరుగుపరిచారు. క్లిష్ట పరిస్థితుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ జశ్వంత్ చల్లా మాట్లాడుతూ, కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులకు డయాలసిస్ తాత్కాలిక పరిష్కారం మాత్రమేనని, కిడ్నీ మార్పిడి ద్వారా వారి జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని పేర్కొన్నారు. "మా బృందం చేసిన 346 ట్రాన్స్‌ప్లాంట్లు కేవలం సంఖ్య కాదు, అంతే సంఖ్యలో కుటుంబాలకు వెలుగునిచ్చిన విజయాలు. బ్లడ్ గ్రూప్ వేరైనా కిడ్నీ మార్పిడి సాధ్యమే అన్న అవగాహన ప్రజల్లో పెరగాలి" అని అన్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ యూనిట్ కిడ్నీ సంబంధిత వ్యాధులకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తూ దేశంలో ప్రముఖ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదుగుతోంది.




# పదోన్నతి పొందిన ఎస్సైలను అభినందించిన ఎస్పీ





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గా విధులు నిర్వహిస్తున్న నరసింహా రెడ్డి,పెంట్లవెల్లి పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గావిధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖయ్యూంలు ఇటీవలే సబ్ ఇన్స్పెక్టర్లుగా (ఎస్సై) గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపి తన చేతుల మీదుగా హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా సేవలందించినప్పుడే ప్రజల్లో పోలీసులపై గౌరవం,విశ్వాసం మరింత పెరుగుతుందని,పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నతస్థానానికి ఎదగడమే కాకుండాబాధ్యతలు మరింత పెంచుతుందని,పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి కష్టాన్ని సానుభూతితో వినడం,వారికి తక్షణసహాయం అందించి న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ముఖ్యంగా మహిళలు,పిల్లలు,నిరుపేదలు,బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ,సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సదుపాయాలపై శివసేన రెడ్డి సమీక్ష

**- విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి**

**- మౌలిక సదుపాయాలపై క్రీడల ప్రాధాన్యంపై సూచనలు**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే డాక్టర్లుగా తీర్చిదిద్దాలని డిసిసి చీఫ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సూచించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలను డిసిసి చీఫ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జునతో కలిసి మౌలిక సదుపాయాలను పరిశీలించి, పలు అంశాలపై చర్చించారు. మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే డాక్టర్లుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు అధిక మేధోశక్తితో చదువుతారని, వారికి మానసిక ఉల్లాసం కోసం క్రీడలను అప్పుడప్పుడు నిర్వహించడం అవసరమని శివసేన రెడ్డి సూచించారు. అనంతరం ప్రిన్సిపల్‌తో కలిసి కళాశాల ఆవరణం, మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 'అభివృద్ధి పనుల్లో వేగం--నాణ్యతకు ప్రాధాన్యం

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్"
### అర్బన్ డే సమావేశంలో పనుల పురోగతిపై సమీక్ష



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ డే సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ నగర పాలక సంస్థ కమిషనర్, మూడు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అన్ని పనులు నిర్దిష్ట గడువులో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో అమలు చేయాలని అధికారులకు సూచించారు.
ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆయన ఆదేశించారు.

# "ఘనంగా హోమియోపతి - ఆయుష్ డే వేడుకలు

**- ఉచిత వైద్య సేవలకు మెగా క్యాంప్"**
**- యోగాతో ప్రారంభం, ప్రజలకు ఆరోగ్య సలహాలు--చికిత్సలు**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయుష్ శాఖ నిర్వహిస్తున్న హోమియోపతి మరియు ఆయుష్ డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయుష్ మెగా మెడికల్ క్యాంప్ ఇన్‌చార్జి డా. ఎం. చంద్రశేఖర్ తెలిపారు. ఏప్రిల్ 10న మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జనరల్ హాస్పిటల్) రేడియాలజీ హబ్ ఆవరణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఉదయం 7 గంటలకు యోగా ప్రదర్శనతో కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. అనంతరం ఉదయం 9 గంటల నుండి మెగా ఆయుష్ మెడికల్ క్యాంప్ ప్రారంభమవుతుంది.
"తెలంగాణ రైజింగ్ -- క్యూర్, ప్యూర్, రేర్" అనే నినాదంతో నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య ప్రయోజనాలను పొందాలని ఆయుష్ శాఖ అధికారులు కోరారు.

# సమాజ సేవే వైద్యుల ప్రధాన లక్ష్యం





### -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

నగర్ కర్నూల్ : ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)
సమాజానికి వైద్య సేవలు అందించడమే వైద్యులప్రధాన కక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం హైద్రాబాద్ లోని మొయినాబాద్‌లోగల శ్రీబాలాజీ డెంటల్ కళాశాలలో నిర్వహించిన ఖ+-2020, ూ+-2022 గ్రాడ్యుయేషన్ సెరెమనీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగాహాజరై పట్టభద్రులైన విద్యార్థులను అభినందనలుతెలిపి వైద్య రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,సమాజసేవ చేయడం వైద్యుల ప్రధాన ధ్యేయమని నిబద్ధతతో సేవలందించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం మాకొద్దు మాకొద్దు



**కొల్లాపూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి**
సెల్ టవర్ నిర్మాణం మాకొద్దు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయింపు
తమ గ్రామం లో సెల్ టవర్ నిర్మాణం మాకొద్దు అంటూ మా గ్రామమే మాకు ముద్దు అంటూ గోపులాపూర్ గ్రామ ప్రజలు రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. గ్రామం లోని సర్వే నెంబర్ 177 లో నివాస ఇండ్ల మధ్యన అధికారుల అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తూ సెల్ టవర్ నిర్మాణం మాకొద్దు మాకొద్దు... మా గ్రామమే మాకు ముద్దు అంటూ గోపులాపూర్ గ్రామ కూడలిలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్ఐ

**చిన్నంబావి ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలను మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామన్ గౌడ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.గ్రామాలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యత పాటు నైపుణ్యతను కూడా కలిగిస్తాయని అన్నారు.ఈ క్రికెట్ పోటీలకు మొదటి బహుమతిగా రూ.2016, రెండవ బహుమతిగా రూ. 1516 నగదు బహుమతులను గెలుపొందిన వారికి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం క్రీడాకారులు ఎస్ఐ ని రామన్ గౌడ్ శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ గంగాధర్, శ్యామ్, స్వాములు,రామకృష్ణ, శ్రీమంతుడు, శంకర్, సాయి, అరవిందు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## 70% సబ్సిడీతో పాడి గేదెల పథకం

**- దరఖాస్తు గడువు 16 వరకు పొడిగింపు**
**-ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులకు మరో అవకాశం**
**-కలెక్టర్ ఖుష్బూ గుప్తా వెల్లడి**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో)**
ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా 70 శాతం సబ్సిడీతో రెండు పాడి గేదెల పంపిణీ పథకానికి దరఖాస్తు గడువును ఈ నెల 16 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత మరియు ఆసక్తి గల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు TGOBMMS ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు అవసరమైన పత్రాల జిరాక్స్ కాపీలను రెండు ప్రతుల్లో సంబంధిత మండల కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా పేర్కొన్నారు.పథకానికి సంబంధించిన ఇతర వివరాల కోసం 9849905996 నంబర్‌ను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

కోస్గి ఏప్రిల్ 9 : కోస్గి ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులు ఈడి వెంకన్న , హైదరాబాద్ జోన్ అధికారి ఖుశ్రుష ఖాన్, రంగారెడ్డి జిల్లా ఆర్ ఎం శ్రీలత లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండు లో ప్రధాన సమస్య అయినా ఇన్ , అవుట్ మార్గాలను , డిపోలో బస్సుల సంఖ్య పెంచడం , మరియు బస్టాండులో నెలకొన్న సమస్యలను త్వరితగతిన చర్యలు చేపట్టి పరిష్కరిస్తామని అధికారులు ఉన్నారు. మహాలక్ష్మి పథకం కనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు కోస్గి ఆర్టీసీ డిపోలో పరిశీలించి తగు సూచనలు చేశారు. స్థానికులు భాస్కర్ , బాలకృష్ణ లు బస్టాండ్ లో నెలకొన్న పలు సమస్యలును బస్సు లోపలికి , బయటికి వెళ్లే మార్గం , ప్లాట్ ఫామ్ ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా కోస్గి డిపో ఇన్చార్జ్ , డిఎం లావణ్య మాట్లాడుతూ త్వరలోనే కోస్గి పరిసర ప్రాంతాల కు అన్ని రూట్లలో సర్వీసులను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమం లో ఆర్ ఏం సంతోష్, పేట డి ఎం లావణ్య , సూపర్ వైజర్ లాలు నాయక్, బస్టాండ్ స్టేషన్ మేనేజర్ వెంకటేష్ , తదితరులు ఉన్నారు.

